క్లుప్తంగా

ట్రస్టు సేవలు అభినందనీయం



శావల్యాపురం: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతానికి దాతల సహకారం అభినందనీయమని పోట్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సింగంశెట్టి అన్నపూర్ణమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని పోట్లూరు గ్రామం జడ్పీ ఉన్నత పాఠశాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి ప్రదాత గ్రామవాసీవెంకట్రాయుడు–బిక్షావతి ట్రస్టు చైర్మన్ విద్యాప్రదాత గడిపూడి వెంకట్రాయుడు పాల్గొని మాట్లాడుతూ జన్మభూమి రుణం తీర్చుకోవటం దేవుడిచ్చిన వరం మ న్నారు. పేదరిక నిర్మూలన విద్య ద్వారానే సాధ్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు అంకిత భావంతో విధులు నిర్వహిస్తే మెరుగైన ఫలితాలు వస్తాయని చెప్పటా నికి పోట్లూరు హైస్కూలు నిదర్శమన్నారు. 2024–25 విద్యా సంవత్సరంలో పదోవ తరగతి పరీక్షల్లో 530 మార్కులు సాధించిన 13 మంది విద్యార్థులు సొలస రూపశ్రీ,గడిపూడి ఫణీంద్ర, మేడబలిమి చందన, వల్లూరి లాస్య, చల్లా మురళీకృష్ణ, దారా సురేఖ, కన్నూరి మణికంత, ఎస్‌కె. లక్ష్మి తిరుపతమ్మ, కొమ్ముతోటి ప్రశాంతి, చెరుకూరి శ్రావ్య, తమ్మిశెట్టి, ఝాన్సీ, పొందూరి భార్గవిలకు ఒక్కొక్కరికి ట్రస్టు తరుపున రూ. 5వేల ఉపకారవేతనం నగదు అందజేశారు. గ్రామానికి చెందిన విశ్రాంత డిప్యూటి తహసీల్దారు అబ్బూరి వెంకటేశ్వర్లు తన వంతు సహాయంగా రూ. 10 వేలు, పాఠశాల పూర్వ విద్యార్థి మండవ రవి రూ. 3వేలు నగదును అందజేశారు. గోనుగుంట్ల రామారావు రూ.1000లు అందజేశారు. విద్యా కమిటి చైర్మన్ చింతా షైదా రామారావు, సర్పంచ్ పోపూరి జ్యోతి,వైస్ ఎంపీపీ నంబూరి ప్రభావతి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వరాలమ్మా... వందనమమ్మా..



నరసరావుపేట రూరల్: ఇస్సపాలెం మహంకాళి అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని సామూహిక కుంకుమార్చన, వరలక్ష్మీదేవి వ్రతం నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పూజల్లో పాల్గొన్నారు. ఆలయ అర్చక స్వాములు కొత్తలంక కార్తికేయ శర్మ, నండూరి కాళీకృష్ణ పూజాధికాలు నిర్వహించారు. భక్తులకు పసుపు, కుంకమ, గాజులు, అమ్మవారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదంను అందజేశారు. భక్తులకు అన్నప్రసాద వితరణగావించారు. ఆలయ ఈవో నలబోతు మాధవిదేవి ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వరలక్ష్మి.. పాహిమాం



సత్తెనపల్లి: శ్రావణ మాసం మూడో శుక్రవారం నియోజకవర్గంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. ఇంటింటా వరలక్ష్మి వ్రతాలు ఘనంగా జరిగాయి. ఇళ్లకు మంగళతోరణాలు కట్టి శ్రావణ లక్ష్మిని సాదరంగా ఆహ్వానించిన మహిళలు అమ్మవారి విగ్రహాలను కొలువుదీర్చి పూజలు నిర్వహించారు. ముత్తయిదువులకు పసుపుకుంకుమతో తాంబూలం అందించారు. ఆలయాల్లో జరిగిన సామూహిక వ్రతాల్లో మహిళలు భారీగా పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేశారు. వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు, యువతలు వర లక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు. వరాలివ్వు తల్లీ వరలక్ష్మీ అంటూ వేడుకున్నారు.

న్యాయవాదుల భాగస్వామ్యం చాలా కీలకం

సత్తెనపల్లి: ప్రజలకు మేలు చేసి తద్వారా పేరు తెచ్చుకోవలసిన కూటమి ప్రభుత్వం కేవలం ప్రతిపక్షాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్న నేపథ్యంలో న్యాయవాదుల భాగస్వామ్యం చాలా కీలకమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుదీర్‌భార్గవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ టీంతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని నడిపిస్తుందని, ఈ క్రమంలో న్యాయపోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కూటమి నాయకులు ఏ ఒక్క హామీని పూర్తి స్థాయిలో అమలు చేయలేకపోయారన్నారు. ప్రశ్నించిన వారిపై దాడులు చేస్తుందన్నారు. న్యాయవాదులు పక్కాల సూరిబాబు, రాజారపు శివనాగేశ్వరరావు, మారూరి లింగారెడ్డి, చిన్నం మణిబాబు, జూపల్లి శేషయ్య, ఎం.ఏడుకొండలు, కె.మార్కు, రామిరెడ్డి, సాంబిరెడ్డి, విద్యా సాగర్‌రెడ్డి, హరి మణికంత, ఎ.నాగార్జున, పి.సుధీర్, బి.శ్రీనివాసరావు, నాగూర్ బాబు, నాగరాజు, రామాంజనేయులు, మరియదాసు, గుంటూరు మాణిక్యరావు, పి.వర్మ, లాజర్ తదితరులు పాల్గొన్నారు.



వినుకొండలో వెయ్యి అడుగుల జాతీయ జెండా ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు



ఎన్‌ఈసీలో ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు బహుమతులు అందజేస్తున్న ఎన్‌సీసీ అధికారులు



ఏఎంరెడ్డి విద్యాసంస్థలో జాతీయజెండాను ఎగురవేస్తున్న అట్లూరి శాంతిశ్రీనివాసరెడ్డి



రావిపాడు అంగన్‌వాడీ కేంద్రంలో స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణలో చిన్నారులు



శావల్యాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ, అధికారులు

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

- జెండా ఎగురవేసి వందనం చేసిన నేతలు, అధికారులు
- స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల స్మరణ



శావల్యాపురం తహసీల్దారు కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న అధికారులు



కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న నాతాని వెంకటేశ్వర్లు



చిన్నారులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న డీఎస్పీ ఎం. హనుమంతరావు



జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న టూటౌన్ సీఐ హైమారావు



జాతీయ జెండాను ఎగురవేస్తున్న వన్‌టౌన్ సీఐ ఎం.వి. చరణ్

వినుకొండ: ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్య ఫలాలను సద్వినియోగించుకుని బాధ్యతకల్గిన పౌరులుగా అందరికీ ఆదర్శంగా ఉండాలని వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బొల్లాబ్రహ్మనాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమ పథకాలు కేవలం మాటలకే పరిమితమైందని చేతల్లో చూపించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు లాంటి సీనియర్ పొలిటీషియన్ కూడా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పులివెందుల ఉప ఎన్నికల్లో నైతిక విలువలకు పాతర వేస్తూ ఏకపక్షంగా పోలింగ్ చేశారని విమర్శించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను ముందస్తు ప్రణాళికల్లో భాగంగా అరెస్టులు చేసి ఇష్టానుసారంగా పోలీసుల సాయంతో దొంగ ఓట్లను వేయించారని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతుల్లో గెలవలేక దొడ్డిదారిన గెలవడం ఒక గెలుపు కాదని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడకు వెళ్లినా లక్షల సంఖ్యలో ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని, అలాంటి నాయకుడి సొంత నియోజకవర్గంలో కేవలం 650 ఓట్లు రావడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దమ్ముంటే వెబ్‌కాస్టింగ్, సీసీ పుటేజీలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు.

మోసకారి చంద్రబాబు

రాజధానికి భూములిచ్చిన రైతులతోపాటు సాధారణ రైతులను చంద్రాబాబు మోసం చేశారన్నారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మిస్తున్నామని చెప్పిన ఆయన ప్రస్తుతం అక్కడకు వెళ్లే పరిస్థితి లేదన్నారు. చిన్నపాటి వర్షానికే రాజధాని మునిగిపోయిందన్నారు. వర్షాలకు రైతులు పంటలు మునిగిపోయి అల్లాడుతుంటే పట్టించుకోకుండా పులివెందుకు స్వాతంత్ర్యం వచ్చిందని 50 ఏళ్ల తరువాత ప్రజలు స్వేచ్ఛగా ఓటువేశారని చెబుతున్నారని ప్రజలు అంతా గమనిస్తున్నారని గుర్తు చేశారు. సరైన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అమ్మిరెడ్డి అంజిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ఎస్.ప్రసాదు, ఎంపీపీ జయశ్రీ వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ విజయలక్ష్మీ రాజా, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు గంధం బాలిరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్లు జానీ, నాస నాసర్ రెడ్డి, కౌన్సిలర్లు సొనాల పుల్లయ్య, ఎంఎస్‌కె భాష, మండల పార్టీ కన్వీనర్లు ముప్పరాజు వెంకటేశ్వర్లు, కొండవర్జు నాగేశ్వర రావు, దండు చెన్నయ్య, మాజీఎంపీపీ ములకా రామతులసి రెడ్డి, కొత్త కృష్ణారెడ్డి, మండల మహిళా కన్వీనర్ చిన్నమ్మాయి, నియోజకవర్గ కన్వీనర్ అనంత లక్ష్మీ, కొత్తా వీరాంజనేయ రెడ్డి, లతోపాటు నియోజకవర్గ నాయకులు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్‌లు, ప్రైవేటు విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండా తిరంగా ర్యాలీలో భాగంగా వినుకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో వెయ్యి అడుగుల జాతీయ జెండాను పట్టణంలోని విద్యార్థినీ విద్యార్థులు, ప్రైవేటు పాఠశాలల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.

వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో..

వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జి జడ్జి ఆశీర్వాదం పాల్ జెండా వందన కార్యక్రమంలో పాల్గొన్నారు. అమరవీరులకు, స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులర్పించారు.

మండల పరిషత్ కార్యాలయంలో...

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ జయశ్రీ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుందరరెడ్డి, ఏవో రవి, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో...

బీజేపీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పార్టీ నాయకులు జాతీయ జెండాను చేతబూని పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి కట్టా సుబ్బారావు, కార్యదర్శి జాన్‌బాబు, గోళ్ల మస్తాన్‌రావు, బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణ పోలీస్‌స్టేషన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, లేబర్ ఆఫీస్‌తో పాటు పలు ప్రభుత్వ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో...

నరసరావుపేట రూరల్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొన్నారు. జాతీయ జెండాను



వినుకొండలో జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపిస్తున్న బొల్లా బ్రహ్మనాయుడు

ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. ఎంపీడీవీ టీవీ కృష్ణకుమారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకటకోటేశ్వర రావు, ఎన్‌సీసీ నుంచి హావల్దార్‌లు సుభాష్ పూనియా, దీపర్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై జాతీయ వందనం నిర్వహించారు. అనంతరం పోటీలలో విజేతలైన ఎన్‌సీసీ క్యాడెట్స్‌కు బహుమతులు అందజేశారు. ఏఎంరెడ్డి ఫార్మసీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం స్వీకరించారు. సమరయోధుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని నేటి యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రావిపాడు ఇందిరా ప్రియదర్శిని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు అలరించారు.

శావల్యాపురంలో...

శావల్యాపురం: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పోలీసుస్టేషను, ప్రజాప్రతినిధులు అధికారులు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు యం.అర్జున్‌నాయక్, ఎంపీడీవో కార్యాలయాలో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని అనిల్‌కుమార్, పోలీసు స్టేషనులో ఎస్సై లేళ్ళ లోకేశ్వరరావు, ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మాణ్యం రాధాకృష్ణన్, విద్యుత్ కార్యాలయంలో ఏఈ జవ్వాజీ నటరాజ్, ఎంఈవో కార్యాలయంలో ఎంఈవోలు మద్దికుంట సాంబశివరావు, శావల్యాపురం సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు గడుపూడి విశ్వనాథం, శావల్యాపురంలో ప్రయాణికుల బస్టాండ్ ప్రాంగణంలో మాజీ సర్పంచ్ జుజ్జూరి ఐరామమూర్తిలు మూడు రంగుల త్రివర్ణ పతకాన్ని ఘనంగా అవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ ముండ్లమూరి సుహాసిని మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యానికి ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఈ సర్పంచ్ యాగసిరి చెన్నమ్మ, డిప్యూటీ తహసీల్దారు డి.సుబ్బారావు, సొసైటీ సీఈవో జాలాది నాగప్రసాదు, ఈవోపీఆర్‌డీ పి.సుగుణ, ఎంపీటీసీ సభ్యులు దేవనబోయిన పోతురాజు, మండల కోఆప్షన్ సభ్యులు దూదెకుల హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ...

నరసరావుపేట టౌన్: పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 13వ అదనపు జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్. సత్యశ్రీ ఎగురవేశారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘ అధ్యక్షుడు ఎం. సుబ్బారావు, న్యాయవాదులు, న్యాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, సిబ్బంది పాల్గొన్నారు. డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఇన్‌చార్జీ డీఎస్పీ ఎం. హనుమంతరావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. వన్‌టౌన్, టూటౌన్ పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఆయా స్టేషన్‌ల సీఐలు, ఎం.వి. చరణ్, హైమారావులు ఎగురవేశారు. అలాగే ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో సూపరింటెండెంట్ మణికంఠ జాతీయ జెండాను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను తహసీల్దార్ వేణుగోపాల్ ఎగురవేశారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాల్లో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సురేష్, వైద్యశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ లక్కిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వేర్వేరు విద్యాసంస్థల్లో....

నరసరావుపేట ఈస్ట్: పట్టణంలోని విద్యాసంస్థలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. శ్రీసుబ్బరాయ అండ్ నారాయణ కళాశాలలో పాలకవర్గ కార్యదర్శి నాగసరపు సుబ్బరాయగుప్త జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం స్వీకరించారు. అలాగే కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు, వాగ్దేవి డిగ్రీ కళాశాలలో కార్యదర్శి రాయల శ్రీనివాసరావు, వాసవి డిగ్రీ కళాశాలలో డైరెక్టర్ వి.శ్యాంకుమార్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఎన్‌సీసీ క్యాడెట్స్ గౌరవ వందనం స్వీకరించారు. కే–రిడ్జి పాఠశాలలో చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, శ్రీవైశ్య బాలమిత్ర గ్రంథాలయంలో కమిటీ సభ్యులు మండవ పూర్ణచంద్రరావు, సిపిఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, భవిత పాఠశాలలో డాక్టర్ చిరుమామిళ్ల వీరయ్య చౌదరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తమ సందేశాలను అందించారు.

నూజెండ్లలో...

నూజెండ్ల: 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు,పోలీసుస్టేషను, ప్రజాప్రతినిధులు అధికారులు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మేడం జయ రామిరెడ్డి, తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు రమేష్‌కుమార్, జిల్లా పరిషత్ స్కూల్లో జడ్పీటీసీ సభ్యురాలు జడ్డా సుబ్బులు, నూజెండ్ల సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు బచ్చు అంజిరెడ్డి, కస్తూర్బా మోడల్ పాఠశాలల్లో ప్రిన్సిపాల్స్ ఉష, పద్మజలు జాతీయ త్రివర్ణ పతకాన్ని ఘనంగా అవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో పావులూరి ఉమాదేవి విధుల్లో మెరుగైన సేవలు అందించిన సిబ్బందిని ఘనంగా సత్కరించి అవార్డులు అందజేశారు. సొసైటీ సీఈవో గంగినేని శ్రీనివాసరావు, గ్రామపెద్దలు లగడపాటి వెంకట్రావు, గంగినేని బాబు, బేతపూడి చిరంజీవి, వివిధ శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రొంపిచర్లలో...

రొంపిచర్ల : మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.నిర్మల, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఫణికృష్ణ, వ్యవసాయ మార్కెట్ యార్డులో చైర్మన్ మొండితోక రాణి, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ యిట్టె ఏడుకొండలు, వి.రెడ్డిపాలెం, రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు డాక్టర్ జగన్ నరసింహారెడ్డి, రేవతిభాయి, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామ సర్పంచులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో పేరెంట్స్ కమిటీ చైర్మన్లు జాతీయ జెండాలను ఎగురవేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు పూర్వ విద్యార్థులు సరికొండ గిరిరాజు, సరికొండ భాస్కర రాజు, గ్రామ పెద్దలు గెల్లి కృష్ణారెడ్డి నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మరో పూర్వ విద్యార్థి పిన్నింటి నరహరి స్కూల్‌కు రూ.40 వేల రూపాయలు విలువ చేసే క్రీడా వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎండీవో కె.మ్యాథ్యూ బాబు, ఆర్ఐ కోటేశ్వరరావు, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, గ్రామ కార్యదర్శులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చిలకలూరిపేటలో...

చిలకలూరిపేట: మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ దరియావలి చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పట్టణంలోని ఎన్‌ఆర్‌టీ రోడ్డులో ఉన్న మాజీ మంత్రి విడదల రజిని నివాసం వద్ద వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా జాతీయ పతాకాన్ని పార్టీ నాయకులు ఎగురవేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు షేక్ యూసుఫ్‌అలి, షేక్ మీరాబి, వడితే కోట్యానాయక్, సాపా సైదావలి, కో అప్షన్ సభ్యుడు బక్షు మేస్త్రి, నాయకులు గోపతోటి జాన్, బండారు జయకుమార్, మైలా రాజేష్, సయ్యద్ జమీర్, కొచ్చెర్ల కిషోర్, పఠాన్ రషీద్,ఏకాంబరపు సునీత, దాసరి అంజలి పాల్గొన్నారు.

వివిధ సంస్థల ఆధ్వర్యంలో...

వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ఎగురవేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో పట్టణ ఎస్ఐలు డి.చెన్నకేశవులు, షేక్ రహంతుల్లా, రూరల్ పోలీస్‌స్టేషన్‌లో రూరల్ సీఐ బి సుబ్బానాయుడు జాతీయ పతాకం ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ షేక్ మొహమ్మద్ హుస్సేన్ జాతీయ పతాకం ఎగురవేశారు. ఏఎంజీ ఇండియా ఇంటర్నేషనల్ సంస్థ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వివిధ విద్యాసంస్థల్లో విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. రోటరీక్లబ్, లయన్స్ క్లబ్ తదితర సంస్థల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీ, జనసేన, టీడీపీ, ఆర్‌జేపీ కార్యాలయాల్లో వేడుకలు నిర్వహించారు.


బొల్లాపల్లిలో....

బొల్లాపల్లి: మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద ఆయా ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం స్వాతంత్రం పోరాటం గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థుల మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో ఎంపీపీ బి.రాములు, తహసీల్దార్ ఎ.వి. సుధాకర్, ఎస్సై ఎ.బాలకృష్ణ ఇంచార్జ్ ఎంపీడీఓ పి. సీతారామయ్య పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బొల్లాపల్లిలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ సుధాకర్, ఎస్సై బాలకృష్ణ

వెల్లటూరులో విద్యార్థులకు బహుమతులు పంపిణీ



విద్యార్థులకు నగదు బహుమతి అందజేస్తున్న ఎంఈఓ 2 పార్వతి

బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరు ఉన్నత పాఠశాల లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి. హోసన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ–2 హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గతేడాది పదో తరగతిలో మండల స్థాయిలో హిందీ సబ్జెక్టులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం పొందిన వారికీ హిందీలో 90 శాతం సాధించిన ఐదు మంది విద్యార్థుల కు రూ 1116 బహుమతి గా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం చిన్న వీరయ్య, ఎస్ ఎం సీ చైర్మెన్ బి.శ్రీనివాసరావు, వాసవీ క్లబ్ చైర్మన్ జి.వేంకట సుబ్బయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జాతీయ జెండాను ఎగుర వేస్తున్న 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎన్. సత్యశ్రీ



రొంపిచర్లలో ఆట వస్తువులను అందజేస్తున్న పూర్వ విద్యార్థి నరహరి



ఎస్ఎస్ అండ్ ఎన్ కళాశాలలో గౌరవ వందనం స్వీకరిస్తున్న కార్యదర్శి సుబ్బరాయగుప్త



రొంపిచర్లలో జాతీయ పతాకాన్ని ఎగురువేస్తున్న ఎంపీపీ గడ్డం బాలనాగమ్మ



చిలకలూరిపేటలో జాతీయ పతాకానికి సెల్యూట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



మున్సిపల్ కార్యాలయంలో జాతీయ పతాకం ఎగుర వేస్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని



నూజెండ్ల తహసీల్దారు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తహసీల్దారు రమేష్‌కుమార్



ఎంపీడీవో కార్యాలయంలో జాతీయజెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ